కథానిక :

# దీపావళి

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

సాధారణంగా నాకు పనిదినాలూ, శెలవు రోజులూ అనే భేదం కనపడదు, నా యజమానిని నేనే కావడంవల్ల. అన్నిరోజులూ ఒక్కటే. లేవగానే ఉదయం ఏమో చాలా ముఖ్యమయిన పని చేసెయ్యాలని ఉత్సాహం, తరవాత ఏవేవో చిన్నచిన్న అవాంతరాలూ, త్రిన్నిటికంటె ముఖ్యం చాలా సులువుగా తప్పించుకొనబడేట్టుగా కనిపిస్తూ ఎప్పటికీ వదలని బద్ధకం, చివరికి ఎందుకు శ్రమ, చేసినా చెయ్యకపోయినా ఒక్కటే అన్న నిరుత్సాహం—ఇదీ వరస. ప్రతిరోజూ ఇంతే. అన్నీ పనిదినాలే, అన్నీ శెలవు రోజులే!

ఇక పండుగ రోజులకీ, మామూలు రోజులకీ భేదం అసలే కనబడేది కాదు చిన్నతనంనించీ. ఎప్పుడూ, అదే హోటలు భోజనమూ, అవే ఆకులూ చక్కలూ, అవే పుస్తకాలూ, బొమ్మలూ, అవే సిగరెట్లూ. ఎప్పుడూ ఒక్కటే రుచి, ఒక్కటే గమనం.

కాని దీపావళి అంటేమాత్రం అలాగు కాదు. వస్తూందంటే ఏదో ఊహించలేని ప్రమాదం జరిగిపోతుందేమోనని బెదురు. అందులో ఒక్కొక్క సంవత్సరము దీపావళివల్ల కలిగిన నిరుత్సాహం తరవాత కొన్ని నెలలవరకూ అలాగే ఉండేది. అయితే ఈ సంవత్సరం (దీపావళి) ఇంతదగ్గరగా వచ్చేవరకూ నేను గుర్తించకుండా ఉండడము ఆశ్చర్యకరమయిన సంగతే. ప్రతి సంవత్సరం ఉత్సాహంతో కుఱ్ఱవాళ్లు మాన్చు పటాకీలు కాలుస్తున్న ధ్వనులు వినిపించినదగ్గర నుండీ నా బెదురు ప్రారంభంచేది. ఈ సంవత్సరం కుఱ్ఱవాళ్లు మాన్చుపటాకీలు కాల్చనేలేదా? కాల్చే ఉంటారు. అయితే ఈమధ్యనల్లా అహర్నిశలు తలుపులు వేసుకొని తదేకదీక్షతో అదివరకు బద్ధకంవల్ల పూర్తికాకుండా ఉండిపోయిన పనులు పూర్తిచేస్తూండడంవల్ల గుర్తించలేకపోయి ఉంటాను. మరొక్క నాల్రోజుల పాటు, ఆపనులు ఉండిఉంటే - ఎంత బాగుండును! దీపావళికూడా ప్రశాంతంగా దాటిపోవునే....

ఊఁహూఁ, బాకీలు పెంచి లాభం లేదు. ఎవరికి చెల్లించవలసింది వారికి చెల్లించడమే మంచిది. దీపావళికికూడా నేను చెల్లించవలసిన బాకీ సకాలంలో చెల్లించడమే న్యాయం. ఇంత్కి నేను తీర్చవలసిన బాకీ ఏమంత ఎక్కువ కాదు, కొద్దిపాటి బాష్పబిందువులు మాత్రమే. వాటికికూడా మొగమాటించే అంత వాస్తవికత్వము నాకింకా రాలేదు, బహుశః, ఈ జీవితంలో మరి రాదేమో?

ఒక్కక్షణంపాటు ఈ ముప్ఫైఅయిదునాటికే నెరసిపోయిన నా జుత్తునీ, పగలూ రాత్రీ అన్న భేదం లేకుండా బొమ్మలు రాయడంవల్ల అవసరంపడిన ఈ దళసరి కళ్లద్దాలనీ, ఎవరేమయితే నాకేం నా పని ఎప్పుడూ ఇంతే అన్నమాదిరి కొద్దిగా వంగిన నడకనూ మీరు మరచిపోవాలి. అప్పటి ఆ చురుకుదనమూ, ఆ తళతళలాడే తెల్లని బట్టలూ, అన్ని సమస్యలూ నావే అన్న మమత్వమూ - అవన్నీ తలచుకొంటే నాకే ఎవరో కొత్తమనిషినిగూర్చి తలచుకొన్నట్టుంటుంది.

ఆమనిషి నిత్యజీవితంలో ఎంత ఉత్సాహంగా ఉండేవాడు; ఎంత ఉద్రేకంతో చర్చించేవాడు ఏసమస్యనయినా. అతడు బొమ్మలు రాస్తే ఇప్పటిలా ఏదో నావిధి అన్నట్టుగా రాసేవాడా? లేదే! తప్పకుండా ప్రఖ్యాత పత్రికలలో ప్రకటితమయి తీరవలసిందే. పెద్దపెద్ద ప్రదర్శనాలలో తన చిత్రాలకు స్థానం లభించక తీరదే - అంతేకాదు, ఏదయినా ప్రతిఫలం వస్తే, పెద్ద పటాటోపంగా ముఖ్యస్నేహితులనదుము టీపార్టీ జరగవలసిందే. అంతేనా, ఊళ్లో ఉన్న ఇతరచిత్రకారులు తన ప్రతిభకి అసూయపడవలసిందే. ఇదీ అప్పటి మనిషితత్వము. ఇప్పటి సంగతి వేరు. ఏదో అలా తానుమాత్రమే ప్రత్యేకించి వ్రాయాలను కొన్నవే రాయగలను. అంతేకాదు, వర్ణమిశ్రణంలో, రేఖావిన్యాసంలో, అభిప్రాయప్రకటనలో ఏదీ ఉద్రేకమూ, ఆ ఉత్సాహమూ ఆ ఉద్ధతీ అవన్నీ అప్పటి అంత స్ఫుటంగా కనిపించడం లేదని విమర్శకు లనడంలో కొంత యాథార్థ్యం లేకపోలేదు. అయితే ఇప్పటి చిత్రాలలో ఇతర సుగుణాలు కొన్ని ఉండవచ్చును. కాని, అప్పటి ఆ మనిషిసంగతే వేరు.

ఆవేళ దీపావళి - ఉదయమే కాఫీ తాగి హుషారుగా సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాను—అంతకు ముందురోజు వచ్చిన నూరు రూపాయల మనియార్డరుమా ఏవిధంగా వినియోగించాలీ అని ఆలోచిస్తూ. సరిగ్గా ఆ సమయంలో వచ్చేడు అనంతం. అనంతం బేంకులో అసిస్టెంటుమేనేజరు. అతడికి నాతో అట్టే స్నేహం లేకపోయినా అప్పుడప్పుడు నా లాడ్జికి వచ్చి నాచిత్రాలను, నన్ను పొగిడి వెళ్లిపోతూండడము అలవాటు లేకపోలేదు. అయితే చెప్పేను కొదూ, అప్పటి నాతత్వంకూడా 'అటువంటి పొగడ్తను చాలా కాంక్షించేది'ని. అనంతం వచ్చేడంటే, నాకూ సరదాగానే ఉండేది.

కాని అనంతం ఆ వేళ మామూలు పొగడ్తతో వెళ్లిపోదలచుకో లేదు. 'పండుగనాడుకూడా హోటల్లో భోజనం ఏమిటి? మాయింటికి రాకతప్పదు' అన్నాడు. 'నాకు చిన్నతనం నుండి హోటల్లో భోజనమే అలవాటని ఎంత చెప్పినా, అతను వినలేదు, చివరికి మరి తప్పించుకొన సాధనం లేక ఒప్పుకొన్నాను.

చిన్నడాబా ఇల్లు. చిన్నదే అయినా చక్కగా అమర్చి ఉంది. పిల్లలగోల ఏమీ వినబడలేదు. చుట్టుపక్కలుకూడా చాలా ప్రశాంతంగా ఉన్నాయి.

అసలు నేను వస్తానని ముందే నిశ్చయం చేసుకుని వచ్చినట్టున్నాడు అనంతం. మేము వెళ్లి గదిలో కూర్చొన్న రెండు నిముషాలకే ఆవిడ కాఫీ తీసుకొని వచ్చింది. అతను 'నువ్వు కూడా తీసుకో జానకీ' అన్నాడు. ఆవిడ మామూలుగానే 'నే నిప్పుడే తీసుకొన్నాను. నాకు ఎతల కొంచెం పని ఉంది' అని వెళ్లిపోయింది.

నేను బాహ్యంగా అతనిగది సామాన్యపర్యవేక్షణను ముగించి, పుస్తకాల బీరువాలో ఒకొ్కక్కగ్రంథం పేరే చూస్తున్నాను. లోపల్లోపల - ఆవిడ - అతనిభార్య - అందమయిన మనిషే. మాతో కాఫీ తాగకున్నాడు అనంతం, ప్రస్తుతం ఈ సందర్భంలో అంగీకరించకపోయినప్పటికీ లేవిడకుకూడా అట్టి అభ్యంతరం ఉన్నట్టు లేదు - విశేషమే. కొద్దిగా చదువుకొనికూడా ఉండవచ్చును. చాలామందికి తమ భార్యలు చదువుకొన్న వాళ్ళనీ, తెలివయినవాళ్లనీ స్నేహితులనుకోవాలని తాపత్రయం. ఏమో, నాకూ భార్యఅంటూ ఉండి ఉంటే. నేనూ అంతేనేమో? ఇంకా నేను బీరువాలో ఒకవరస అయినా పుస్తకాల పేర్లు చూడ్డం పూర్తికాలేదు.

అంతలో అనంతం పెద్ద ఆఫీసు ఫైలు వంటి ఫైలు తీసుకొని వచ్చాడు. 'అన్నా, ఇక వన్నిలా మధ్యాహ్నందాకా జపంచేస్తూకూర్చోమని, తన ఆఫీసుపని మెదలెడతాడు కాబోలు; అనవసరంగా ఇవాళ చెయ్యవలసిన పని దండగ. అలాగని కులాసాగా కాలక్షేపమయినా లేదు'—ఇలాగ ఆ ఒక్కక్షణంలోనూ నామనస్సు ఆందోళన పడసాగింది. అతను నా భయం కనిపెట్టినట్టుగానే, 'ఇంతపెద్ద ఫైలుందని భయపడకండి. ఇందులో మనం చదవవలసినవి కొంచమే తక్కినవి మధ్యాహ్నం మాచెల్లెమ్మ వినిపిస్తుం' దన్నాడు.

నాకు సరిగా అర్థం కాలేదు. ఏమిటి, నేను వినవలసింది? వాళ్ళ చెల్లెమ్మ వినిపించడం ఏమిటి? ఆవిడ ఎవరు?......అతడునాకు అట్టి ఆలోచనకి సావకాశం ఇవ్వలేదు.

'ఇవి చదివే ముందు రెండు మాటలు చెప్పవలసి ఉంది. మా చెల్లెమ్మ జానకి, అంటే ఇందాకా మనకు కాఫీ ఇచ్చిందే ఆమె. పత్రికల్లో పద్యాలు రాస్తూంటుంది. అప్పుడప్పుడు కథానికలుకూడా రాస్తుంది కాని, మొత్తం మీద పద్యాలే ఎక్కువ—' అని కొంచెం ఆగేడు.

నేను ఏదో మాట్లాడకపోతే బాగుండ దన్నట్టుగా 'స్త్రీలలో పద్యాలు రాయడం విశేషమే. అసలు పేరుతోనే రాస్తారా? ఏదయినా కలం పేరుతో రాస్తారా?' అన్నాను.

'ఇప్పటికి అన్నీ ఇంటిపేరు లేకుండా 'వసుమతి' అనే కలంపేరుతో నడిచినవే. కాని, వాటిలో కొన్ని తీసి, ఒక పుస్తకంగా ప్రకటించాలని చూస్తున్నాము. అసలు ముఖ్యంగా మిమ్మల్ని ఇవాళ పిలవడానికి అదీ ఒకకారణమే' అన్నాడు.

'పద్యాలయితే నేను విన్నా, వినకపోయినా ఒక్కటే' అన్నాను నేను. కాని, అతను వినిపించుకోలేదు. 'పద్యాలు పైవాళ్లు ఎలా చదివినా, అసలు రాసినవాళ్లు చదివితే అదొక గమ్మత్తు. మధ్యాహ్నం మా చెల్లెమ్మే చదువుతుందిలెండి. ఇప్పుడిందాకా ఏదో కాలక్షేపం చేద్దాము' అంటూ సరాగంగా చదవడం మొదలుపెట్టేడు.

అతడు చదివే విధానమే ఆకర్షించిందో, పద్యాలలోని కవిత్వమే అంత ఆస్వాద్యంగా ఉందో, అతడు ఆపదలచుకొన్నా నేనే ఇంకా చదవండన్నాను. అలా సుమారు రెండుగంటలసేపు అనంతం పాడడం నేను వినడం జరిగింది.

అన్నిటిలోకి 'సీత' అన్న పద్యాలు నాకు చాలా నచ్చేయి. సీతాదేవిజీవితంలో ప్రధానమయిన మూడు ఘట్టాలను తీసుకొని సుమారు మూడు ఇరవైలు అరవై పద్యాలు వ్రాయబడి ఉన్నాయి. మొదటిది వనవాసానికి తనతోపాటు రావద్దని శ్రీరాముడు నేటప్పుడు సీత అనేమాటలూ, రెండవది లంకలో అశోకవృక్షంకింద ఒంటరిగా కూర్చున్నప్పటి ఆమె జ్ఞాపకాలూ, మూడవది లక్ష్మణుడు తనను విడిచిపెట్టి వెళ్లిపోయిన తరవాత ఆమె పడే ఆవేదన. ఇవేమీ కొత్త విషయాలు కావు. ఎందరెందరో మహానుభావులు ఎన్నెన్నో రకాలుగా విరచించినవే. అయితే ఎక్కడికక్కడే కొత్త - అక్కడక్కడ కొన్ని స్వీయచరిత్రాత్మకములయిన ధ్వనులుకూడా ఉన్నాయనిపించింది. తక్కిన శిల్పకలుకూడా ఇంచుమించు ఇటువంటివే - మొత్తంమీద కవిత్వం నన్ను బాగానే ఆకర్షించింది.

చదవడం పూర్తయేక అతను 'ఇంకా చాలా ఉన్నాయిగాని, అవి మరీ చిన్నతనంలో రాసినవి కావడంవల్ల ఇంకా తప్పు లెక్కువ ఉంటాయిలెండి' అన్నాడు.

నేను 'ఉన్న సుగుణాలు చూసుకోవాలిగాని, తప్పులు లెక్కపెట్టుకోవడం ఎందుకులెండి?' అన్నాను సద్భావంగా.

అతనుమాత్రం అంగీకరించలేదు. మనం ఇన్ని నిబంధనలకి కట్టుబడి కవిత్వం రాస్తున్నప్పుడు, తప్పులు అని నిబ్బరంగా లెక్కపెట్టబడేవి ఎందుకుండాలి?' అన్నాడు. ఏమో నాకావేళ వాదించా లనిపించలేదు. విశేషమే, అప్పటి నా స్థితినిబట్టి ఆలోచిస్తే.

చివరికి ఫలితాంశ మేమంటే: ఆ పద్యాలలో కొన్ని ప్రత్యేకించి, ఒక పుస్తకంగా వేయించాలనీ, ఈ ఊళ్ళో నా పేరు తెలిసిన మర్నాటినుండీ అదివరకు తాను విన్న ప్రఖ్యాత చిత్రకారుడు అవునా, కాదా అని అనుమానించి, అవునని నిశ్చయం చేసుకున్నాడనీ, పుస్తకంలో సందర్భోచితంగా కొన్ని చిత్రాలుకూడా చేర్చి ప్రకటించే ఉద్దేశం ఉందనీ, అందుకు నా సహాయం అర్థిస్తున్నాననీ తేల్చాడు అనంతం.

అప్పటి మట్టుకు మర్యాదకి 'అలాగే కానీండి' అన్నప్పటికీ, నాకు లోపల్లోపల అంతగా ఇష్టంలేదు. 'ఎందుకు వచ్చిందీ అనవసరపు తంటా' అన్నట్టుగానే అనిపించింది. కాని, తరవాత ఆవిడచరిత్ర వినడమూ, ఆవిడతో ముఖస్థంగా ఆ మధ్యాహ్నం కవిత్వంపరించీ, చిత్రలేఖనంగురించి చర్చించడమూ మూలంగా ఆపని నా స్వంతమేమో నన్నంత యావకలిగింది.

చిన్నతనంలో అంటే పధ్నాలుగవ ఏటనే ఆమెకు పెళ్లి అయిపోయిందట. ఆమె కింకా పదహారేళ్లు రాకమునుపే భర్త ఎవరికీ చెప్పకుండా ఇంట్లోది మూడువేలరూపాయిలు పట్టుకొని పరారీఅయిపోయేడట. అదివరకల్లా విదేశాలకి వెళ్లిపోవాలని బాగా కోరిక ఉండేదట. తరవాత ఎంత ప్రయత్నించినా జాడ ఏమీ దొరకలేదట. అదంతా జరిగి సుమారు తొమ్మిదేళ్లవుతుందట. మరి అతడి ఆశలేదనీ, మళ్లీ పెళ్లిచేసుకోవలసిందనీ అనంతం ఎంత చెప్పినా ఆవిడ ఇష్టపడడం లేదట. ఇలా సంగీతసాహిత్యాలతో జీవితాన్ని వెళ్లబుచ్చడమే ఆవిడఆశయమట!

తరవాత కొద్దిరోజులకే నేను ఆ కుటుంబంలో ఒకణ్ణయిపోయేను. పేరుకేమో నాబస, హోటలూ అంటూ ఉంటూ ఉండేవి గాని, మూడువంతుల కాలం వాళ్లింట్లోనే కాలక్షేపమూ, భోజనమున్నూ.

నేను ఉద్దేశించిన దానికంటెకూడా బాగా ఆవిడ పుస్తకానికి బొమ్మలు వ్రాయగలిగేనో, లేక ఆసోదరీసోదరుల ప్రశంస, ప్రోత్సాహమూ అలా చేసాయో, నాచిత్రాలలో నా కంతగా నచ్చినవి మరికొంచెం మాత్రమే ఉన్నాయి.

'ఎంత ఖర్చయినా కానీండి, మంచి అందంగా ఆకర్షణీయంగా ప్రకటించా'లన్నాడు అనంతం. నేనూ 'సై' అన్నాను. జానకి అంతఖర్చంటే అంతగా ఇష్టపడలేదు. అయినప్పటికీ అనంతం తన నిశ్చయాన్ని మార్చుకోలేదు.

అతను తన ప్రావిడెంటుఫండులోది వెయ్యి రూపాయలు అప్పు తీసేడు. 'ఇంకా అవసరం పడితే చూద్దాం' అన్నాడు పాపం అంతగా ఉత్సాహంతో, తాను చెల్లెలిపుస్తకాన్ని అచ్చులో చూడలేకపోయాడు. అతను ప్రెస్సు అదీ నిశ్చయంచేసివచ్చిననాడే టైఫాయిడ్ జ్వరం ఆరంభించింది. వాళ్లమామగారికి వైరు చేసేను. భార్యా, పిల్లలలూ వచ్చేరు. మొత్తంమీద సులువుకాగానే తేలిపోయింది. పురిటిరోజులుదగ్గరగా వస్తున్నాయని, మరి ప్రమాదం లేదుకదా అనీ వాళ్లవాళ్లు అతని భార్యాపిల్లలనూ తీసుకొని వెళ్లిపోయేరు. మరొక్క పదిహేను రోజుల్లో తిరగబెట్టింది. ఈమారు మరి ప్రమాదమయిన పరిస్థితి అని గుర్తించడానికికూడా వీల్లేనంత తొందరగా సర్వమూ జరిగిపోయింది. అక్కడ పాపం మగపిల్లవాడు పుట్టేడట, నాలుగు రోజుల పురుడు.

అతను జానకిపూచీ అంతా నామీద ఉంచి మరీ వెళ్లిపోయేడు. తన ఇన్సూర్ట్రెన్సు డబ్బు ప్రావిడెంటుఫండూ భార్యాపిల్లలకి వెళ్లిపోతుందనీ, కాకపోయినా వాళ్లవాళ్లుకాస్త స్థితిమంతులేననీ, జానకిని నాకిచ్చి తాను పెళ్లిచేయలేకపోయినా, తన అభిమతాన్ని కొనసాగించే పూచీమా ఇద్దరిదీననీ, తాను అచ్చువేయించదలచుకొన్నట్టుగా పుస్తకాన్ని అచ్చువేయించవలసిందనీ అతను మరీమరీ చెప్పేడు. అతనిదంతా చెప్తున్నప్పుడు మేము ఉష్ణంయొక్క ఉద్ధతివల్ల వస్తున్న ప్రలాపమే అనుకున్నాంగాని, అవే అతని ఆఖరుమాట లని గ్రహించుకోలేక పోయేము.

నా పన్నాలుగవ ఏట అన్నింటికీ తానే అయి సంరక్షించేమా అక్కయ్యపోయినప్పుడు వచ్చినంత దుఃఖమూ వచ్చింది, అనంతం పోయినప్పుడు. అయితే ఇప్పుడు అప్పట్లా విచారిస్తూ కూర్చుండికి వీల్లేదు; నా తలమీద చాలా బాధ్యత ఉంచి వెళ్లిపోయేడు అనంతం.

అంతా నాకు అనంతాన్ని తెలియడమూ, అతను ఈ లోకాన్ని వదలి వెళ్ళిపోవడమూ ఎంతోకాలంగా తోచినప్పటికీ ఒక్క ఎనిమిది నెలల్లోనే జరిగిపోయింది. తరవాత ఆరు నెలల్లోను మే మిద్దరమూ కొంత కొంత అలవాటు పడిపోయేము.

ఆవేళ నరకచతుర్దశి. నేనూ, జానకీ అలా డాబామీద కూర్చునిఉన్నాము సాయంకాలం నాలుగుగంటలనుండీ. అనంతమే బ్రతికి ఉంటే, ఆరోజు దీపావళి కంటె ఉజ్జ్వలమైనదయ్యేదును. జానకిపుస్తకం పూర్తి అయింది. ఆవేళే నమూనా ప్రతులు వచ్చాయి. మేము మొదట అనుకొన్న కంటె బాగా చేయించగలిగాము. అయితే ఏమిటి లాభం? చూసె అనం

(17 వ పేజీ చూడుము)

తల్లి—ఇచ్చేమన్నా, కాదనటంలేదు. తప్పా పరంధామా, అల్లా అనకూడదు. (అల్లుడితో) అది కాదు నాయనా, పేరుకు పాతిక ఎకరాలన్నమాటే గాని, పది ఎకరాలకన్న సాగుబడికావటం లేదు. అందులో కట్టుబడి పదిపుట్లగింజల్లోను ఒక వెయ్యివస్తే 200 దాకా కిస్తీలకూ మరమ్మతులకూ పోతుంది. మిగిలినదాంట్లో తనఖా అప్పు ఏటేటా 100 తీరుస్తూ, 300 అబ్బాయికి పట్టణంలో చదువుకని పట్టణం పంపుతున్నారు. మీ రెండు వందలూ మీకు పంపాను.

పరం—ఏం మూడువందలో, నా మొహం. రెండు నూట్లు కొన్నాక గౌను కొనటానికన్నా మిగల్లా.

రాజ్యం—(దీర్ఘాలు తీస్తూ) ఇంకా నాకేదో చెక్ లేసు కూడా కొంటానన్నారుగా.

సుభ—మాకేమిటి మిగిలి ఏడిసింది? పెళ్లినాడు పెట్టిన కట్టకాసుల పేరుతప్ప మళ్లీ ముక్కుపుడకేనా పుట్టింటాగు పెట్టిన పాపాన పోలేదు. ఎల్లా అయినా కోడలిలా గౌరవం దేవి! కూతురు!

రాజ్యం—కూతురువు కాబట్టే ఆ మాత్రమన్నా చేసుకున్నారు. పుస్తెకట్టడంతప్ప నాకు పెట్టిందిమాత్రం ఏముందో, అత్తయ్య పెట్టుకొని పెట్టుకొని అరిగిపోయిన ఆ ముసలి రేకుపడ్డాణం ఒకటి నా మొహాన పారేశారు. అది అమ్మితే రెండుగాజులన్నా రాలేదు.

తల్లి—పోనీండమ్మా. మాకు అంతకన్నా శక్తి లేదు. ఏం చెయ్యలేం.

అల్లు—ఏం చెయ్యటమేమిటి, ఆడపెత్తనాలు కాకపోతే 25 ఎకరాల మాగాణి పరకగింజలైనా రాలకపోవడమేమిటి? మా ఏడెకరాలు స్వాధీనం చేసి మాకు అప్పజెప్పండి. నేనే చూసుకొంటాను.

రాజ్యం—అత్తయ్యా, ఆవిడపేర పొలం జరిస్టీ అయిందా అండి?

సుభ—అబ్బా, లాయరుకూతురివి! అవును, (రిజిస్ట్రీ) లేందే నాకు దక్కనియ్యరు కాబోలు. అమ్మా, మా పొలం మాకు ఇప్పటికిప్పుడు స్వాధీనం చేయించు, మేమే చూసుకొంటాం.

పరం—రిజిస్ట్రీలు అక్కరలేకేం, శుభ్రంగా కావాలి. అమ్మా, ఒక్క సెంటు నేల అటూఇటూ పోవటానికి వీల్లేదు.

తల్లి—ఎందుకు నాయినా, అడావుడిపడతారు. ఎక్కడి వాళ్ల కుంటుందిలే, తొందరపడకండి.

రాజ్యం—ఏమండి, నాన్నగారితో ఏం మాట్లాడి వచ్చారు? ఇక్కడ అమ్మాయి పెళ్లాయిని చూసేటప్పటికి ఇల్లా జావై పోతున్నారు.

అల్లు—ఏం పురమాయించారయ్యా మామగారు? ఇల్లరికపు అల్లుడివి! ఇక్కడ అందరి ఆస్తి అంతా అమ్మేసి డబ్బు మూటకట్టుకొని తన కర్పించమన్నాడా? సెబాస్!

పరం—షటప్. ఇది నా ఆస్తి. నీ కిక్కడేం పెత్తనం లేదు.

అల్లు—షటప్పా? నూబ కదలేస్తా నసుకో. పట్టణంవీళ్లు పంటపట్టారేం. సుభీ, నే పోతున్నాను. నీవు ఎకరాలూ, కోనేలం రాయించు కొని స్వాధీనం చేసుకొస్తే నే నా గుమ్మంలో కాలు పెట్టు. నె పోతున్నా. (అంటూ విసురుగా వెళ్లిపోతాడు.)

తల్లి—అయ్యొయ్యో! ఆగండి. ఆగండి. అల్లా వెళ్లకండి. కాయితాలు అవీ అల్లాగే రాయిస్తాను. ఉండండి. అల్లా వెళ్లకూడదు, నా మాట వినండి.—పరంధామా, కాస్త పోయి బతిమాలి పిలుచుకురా, నాయినా!

పరం—పోతే పోనీ. ఎవళ్లకు వద్దిస్తాడు. ఈయన్ని వెళ్లి బతిమాలేందుకు నాకేం పట్టింది?

సుభ—(ఏడుస్తూ) ఔను నీకేం పట్టుంది? ఇంటి కొస్తే అమర్యాదగా వెళ్లగొట్టి పంపటం పట్టుంది కాని....

పరం—ఔను, నా యిల్లు; నా యిష్టం.

సుభ—(కోపంతో) నీ యిల్లేం కాదు. నీ యిల్లుగా ఏనాడు నీకు పట్టింది? అత్తారింట్లో మామకు గులాంవయి పడిఉండి, ఏ సంతూం పెట్టుకొని నా యిల్లనవచ్చావ్. అసలు యీ యిల్లు నాన్నఅమ్మ పేరే కట్టాడు తెలుసా? పొలం ఇల్లూ అమ్మపేరిటే ఉన్నాయిగానీ తమరేమేం కావు. తల్లిఆస్తి కూతుర్ని నాకు రావాలి. ఈ ఇంట్లో నీకుగాని, నీ పెళ్లానికిగాని అధికారం ఏమీ లేదు, తెలుసా!

రాజ్యం—అల్లాగా! ఏమండీ అత్తయ్యా, నిజమా? అయితే ఈ యిల్లు ఆడజన్ముచులకేగాని కోడళ్లకు కాదన్నమాటా! ఏమండీ. మీ కేవో సొంతయిల్లులాగా యిక్కడికి తీసుకొచ్చారెందుకూ?

తల్లి—ఎవళ్లవే రంటే నేనమ్మా? అంతా, మీదే కదా? నేనేం కట్టుకొని పోను. చిన్నవాడికి కాస్త రెక్కలు వచ్చి చిన్నదాని కూడా పెళ్లిచేస్తే ఎవళ్లని వాళ్లు తీసుకోండి.

పరం—ఎవళ్లది వాళ్లంటే, అంతా పప్పుబెల్లాలుగా అఖరు చేశాక పంచుకోమంటావు కాబోలు! నా సగం పన్నెండున్నరా నాకు ఇవాళే పంచి యిచ్చేయి.

తల్లి—దాని ఏడెకరాలూ పోయి, అప్పులు తీర్చి, నువ్వు పన్నెండున్నరా నాదే అంటూ కూర్చుంటే, ఆ పిల్లపెళ్లి ఎల్లా చెయ్యను? వాడి నేం చదివించను నాయనా? ఇక్కడుండి నువ్వే అన్నీ సరిచూసుకోరాదూ?

రాజ్యం—అన్నీ ఎక్కడివక్కడ పాడుపెట్టి సరిజూసుకోమంటం తేలికే.

పరం—ఇంకోర ఆస్తికోసం నా ప్రాక్టీసంతా వదలుకొని, ఇక్కడ ఈ పల్లెటూళ్లో వచ్చి వెధవనయి కూర్చోమంటా వేమిటి? నా పన్నెండున్నర ఎకరాలు ఇవాళే అమ్మకుపోతాను. నాకు తక్కిన సంగతు లేవీ తెలియవు. ఇదంతా నేను యీవాళేసు. తక్కిన పన్నెండున్నర ఎకరాలతో వాళ్లను చదివించుకో, మానుకో; పెళ్లిళ్లు చేసుకో, ఏమన్నా చేసుకో.

రాజ్యం—(దీర్ఘంతో) అయినా చెల్లెలు పెళ్లి అప్పగారు పూనుకొని చేయరా ఏమిటి?

సుభ—చేస్తాను. పుట్టింటారు నా కాపురం ఇంత వెలగబెట్టారుకదా అనా, దాని పెళ్లి పూనుకొని చెయ్యటం?

రాజ్యం—ఏమో, ఈ యిల్లు నాది. ఇంటి పెత్తనం నాది అన్నావుగా.

సుభ—నాదే, నాది కాక నీదా? ఇంటిపేరు అత్తింటిపేరు వచ్చిందిగాని, అంతయింటి నా ఖ్యాత నీ కేమన్నా పట్టించా?—నోరు మూసుకోక.

రాజ్యం—నువ్వే మూసుకో. ఇక్కడ నీ పెత్తనం ఏమీ లేదు.

తల్లి—ఊరుకోండమ్మా. ఎందుకు వచ్చింది ఒక్కరోజులో ఇల్లా అవుతారు, ఎవళ్ల ఆస్తులు వాళ్లకే ఉంటాయిలెండి.

సుభ—(ఏడుస్తూ) ఈ ఇల్లు నాది కాదు. ఏదీ నాది కాదు. నాకిక్కడేం పని, పోతాను. నా పుట్టింటారు లేరనుకుంటాను. (ఏడుస్తుంది)

తల్లి—ఊరుకో అమ్మా. ఏమిటా ఏడుపు? నీ కాగితం నీకు రాసి ఇస్తాలే.

పరం—ఎల్లా ఇస్తావ్? నా భాగంలో గజం నేల పోవటానికి వీల్లేదు.

తల్లి—పోనీలే నాయనా. పిల్లల భాగమే ఇస్తాలే.

రాజ్యం—ఉంటే తగలెయ్యదలుచుకుంటే, ఎలాగన్నా తగలెయ్యొచ్చు. పిల్లల నోటిముందరిది తీసి ఉసురుపెట్టటం ఎందుకు?

సుభ—పిల్లల నోటిముందరది ఉసురేం అక్కర్లేదు. నా కాపురమే ఉసురు కొట్టుకుపోనీ! (ఏడుస్తూ) ఇంకా ఇక్కడ నిలుస్తానా? ఇంటి కోడలు వచ్చాక నే నెందుకిక్కడ? దేవుడోయ్. దేవుడా!

తల్లి—ఛీ! ఏమిటే ఆ ఏడుపు? తప్పు. (సుభద్ర ఏడుస్తూ వెళ్లిపోతుంది) అమ్మాయి. పోకే, రావే. ఇదు రామా!

రాజ్యం—నా మూలాన్న పోయిం దన్న ఉసు రెందుకు? నేను క్షణం నిల్వను. మీ ఆస్తేమిటో. పాస్తేమిటో చూసుకొని మామగారికి చెప్పుకోండి. నా కెందుకు? అబ్బాయి శివుడూ, ఇందాకటి బండివాణ్ణి రమ్మనవయ్యా. అన్నట్టు నీకు అభిమానం గాబోలు. నేనే పిల్చుకుంటాలే. లేకపోతే నడిచేపోతాను (వెళ్తుంది).

పరం—ఆగు రాజ్యం. నేనూ వస్తాను. అమ్మా, రేపటెల్లుండిలో ఆ పదగూడు ఎకరాలు అమ్మేసి నాకు డబ్బు పంపించు (పోతాడు).

(తల్లి కూలబడి కళ్లు తుడుచుకొంటుంది)

లక్ష్మి—ఏమిటే అమ్మా, అంతా ఇల్లా వెళ్లిపోయారు?

శివు—అమ్మా, ఏడవకే అమ్మా. నాకు చదువు అక్కర్లేదు. ఎల్లాగో బతక లేకపోను.

తల్లి—ఏం బుద్ధో, ఎల్లాగో తోచటం లేదు. వాళ్ల అస్తులు వాళ్లకిమ్మని ఇద్దరూ రాద్ధాంతాలు చేసిపోయారు. కాస్త పెద్దలయితే మీరూ అంతే.

శివు—(తల్లి ఒళ్లో చేరి) ఇచ్చేయమ్మా, మనకేం వద్దు. ఎల్లాగో బతుకుతాంగా. నే నెల్లాగో సంపాదిస్తాగా. అమ్మా, నేను అన్నయ్యలాగా అనను. అమ్మా! (బిక్కగా వెక్కిలు పెట్టాడు)

లక్ష్మి—(తల్లి ఒళ్లో చేరి) నాకేం ఏడుపు అమ్మా. వాళ్లకే అన్నీ ఇచ్చెయ్. నాకు పెళ్లివద్దు. నీ తోటే ఉంటాను. చిన్నన్నయ్యా నేనూ నిన్ను పోషిస్తాంగా. మేం అల్లాంటి వాళ్లం కాదమ్మా! (ఏడుస్తుంది)

తల్లి—(తేరుకొని సంతోషంతో ఇద్దర్నీ కౌగిలించుకొని) కాదులెండి, నాయనలారా, అల్లాంటివాళ్లు కాదులెండి. మీరు నా రత్నమాణిక్యాలు. (అంటూ ఇద్దర్నీ ముద్దు పెట్టుకొంటుంది.)

## దీపావళి

(11-వ పేజీ తరవాయి)

దించేందుకు అనంతం లేదు. అంతకు కొద్దిరోజుల క్రితమే బొంబాయిలో జరిగిన చిత్రకళాప్రదర్శనంలో నా చిత్రాలు కొన్ని మంచి ఖరీదులకే అమ్ముడుపోయేయి. అయితేనేం, అనంతం మరి లేదు.

ఇద్దరం నిశ్శబ్దంగా అలా చాలాసేపు కూర్చున్నాము. నాకు మనస్సులో అస్ఫుటంగా ఉన్న కోరికని బైటపెట్టే సాహసం లేకపోయినది. అలా నక్షత్రాలవంక ఒకదాని కొకటి కలుపుతూ ఎన్నెన్ని రకాలుగా బొమ్మలు గీయబడతాయి అన్నట్టుగా అయోమయంగా చూస్తూ కూర్చున్నాను.

నేను చెప్పలేని కోరికను జానకే బైటపెట్టింది—అణుమాత్రమూ గాభరా, సంకోచమూ లేకుండా.

'నావల్ల ఎవళ్లో ఒకళ్ళు ఎప్పుడేనించీ శ్రమ పడవలసే జరుగుతూంది. నన్ను అభిమానించే వాళ్ళను బాధపెట్టటానికే నేను పుట్టినట్టున్నాను. ఇన్నాళ్లూ అన్నయ్య నాగురించి బాధపడ్డాడు. నేను హాయిగా సుఖపడాలనే తన కోరిక. నా నించి తన సుఖం పాడుచేసుకొనేవాడు, ఇప్పుడు నాగురించి మీరు బాధపడుతున్నారు. మిమ్మల్ని సుఖపెట్టగలనని నా కేమంత నమ్మకం లేదుగాని, అన్నయ్య కోరిక అది. మీకూ అభ్యంతరం లేదు కదా? మరింక వేరే ఉండడం ఎందుకు? కలిసే ఉందాము. నాకు పెళ్లి అని పెద్ద తంతుఅంతా జరగడం ఇష్టం లేదు. మనం ఇద్దరం కలిసే ఉంటాము. ఏమంటారు?'—అంది జానకి.

అంతసేపూ ఆమె మాటలను ఏదో అతిలోక సంగీతంగా వింటున్న నేను, ఆమె ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేకపోయేను.

అంతలో నేను వేరే ఉద్దేశంతో ఉన్నాననుకొని జానకి—'మీ రంతగా కావాలంటే నా కేమీ పెద్ద అభ్యంతరం లేదుగాని, పెళ్లి అని పదిమందిలో ఆడంబరంగా ప్రచారం జరగడం ఎందుకని నా ఉద్దేశము. అంతలోనూ నా వయస్సు మనిషికి....'

ఇంకా ఆవిడ ఏదో అనబోతూ ఉంటే నేను వారించి, 'ఆహా, నాకేం అటువంటి పట్టింపు లేదు. కాకపోయినా మీకు మనస్సు బాగులేక పోతే మరికొంతకాలం ఉండడానికి నాకేం అభ్యంతరం లేదన్నాను.

అవిడ ఒప్పుకోలేదు. 'ఎంతకాలమయినా ఇలాగే ఉంటుంది. అన్నయ్యని మరి ఈ జన్మలో నే మరిచిపోలేను. మిమ్మల్ని తెలిసి సరిగ్గా రేపటికి ఒక సంవత్సరం అవుతుంది.' అని, తనలో తాను లెక్కపెట్టుకొన్నట్టుగా, 'సరిగ్గా పదేళ్లవుతుంది' - అనుకొని - మళ్లీ మామూలుగా, 'సరే, నిరుడు మిమ్మల్ని మా అన్నయ్య ఆహ్వానించేడు. ఇవాళ నేను పిలుస్తున్నాను — రేపట్నించి మీ యింట్లో మీ రుండడానికి రావలసిందని' - అంది.

ఆరాత్రి నా జీవితమంతటిలోకీ లెక్కపెట్టుకోవలసినది. ఆ ఉత్సాహంలో ఎంతలేని పనులయినా చెయ్యగలననిపించింది. మరికొద్ది గంటలలో జానకి నా సహధర్మిణి అవుతుంది. అందుకు తోడు అనంతం కూడా బ్రతికి ఉంటేనా? ఆసలు ఉత్సాహగరిమ నన్ను ఎంత ఎంతవాణ్ణయినా చేసిఉండును. ఆవేని స్మృతి కారణంగా నయినా మా దాంపత్యం చిరకాలం వర్ధిల్ల వచ్చును......ఏవో ఆశలు - ఆలోచనలున్నూ - ఆరాత్రి మరి నిద్రపోనేలేను.

మర్నాడు (దీపావళి) ఉదయం పెళ్లవారే సరికే నా కాలకృత్యాలు నిర్వహించుకోవడం అయిపోయింది. కాని, అంత వేగిరం వస్తే బాగుంటుందా అని కొంతసేపు లేటు చేయించేను. మళ్లీ నాలో నేనే నవ్వుకొన్నాను. ఇది కేవలం ఆత్మీయుల దగ్గరకి వెళ్లడమే కదా అనీ, రేపటినుండి ఇలా మరి వెళ్లవలసిన అవసరమే ఉండదనీ సర్దుబాటు మాటలు చెప్పుకొని, తొమ్మిది గంటలకే మరి ఆలస్యానికి సహించలేక సైకిలుమీద బయలుదేరేను.

సగందార్లోనే వాళ్ల ఇంటి పనిమనిషి ఎదురయి "బాబూ, తమ దగ్గరకే అమ్మగారు పంపించినారు" అంది. అప్పటికే నా మనస్సు ఏకముఖంగానే పనిచేస్తుంది. మరోకలా ప్రవర్తించడానికి నా వకాశం అంటూ ఉంటే కదూ. నాలాగే ఎదురుచూడడం చికాకు వేసి, వేగం రమ్మని జానకి కబురు పంపించి ఉంటుందనుకొన్నాను. అసలు చెప్పవలసిన కబురేదో నేను సైకిలుదిగేవరకు పనిమనిషి చెప్పలేదు. కొంచెం రహస్యం చెప్పినట్టుగా 'బాబూ, నిన్న రాత్రి వేళగ్గానే ఆ బాయిగారు పోయేరు' అంది.

ఆ చెప్పిన ధోరణిని బట్టి నాకు పర్యవసానం తెలిసిపోయినా ఉండలేక అడిగేను—'ఎవరు? ఎప్పుడో దేశాలంట పారిపోయిన అవిడభర్తా? - ఆవిడ నీతో చెప్పేరా? నిన్న రాత్రి వచ్చేరా?' అని.

అన్ని ప్రశ్నలకి అవుననే అంది పనిమనిషి.

చిట్టచివరికి ఇంకా ఆశ పూర్తిగా పోక— 'అంతేనా? మరేమయినా చెప్పేరా?' అన్నాను.

'మరేటీ నేదు బాబూ, అంతే, తమరికి తో చెప్పేసి రమ్మన్నా'రంది.

నేను 'సరే నువ్వు వెళ్ళు' అని అప్రక్కనే ఉన్న వీధిఅరుగుమీద కూలబడ్డాను.

తరువాత రెండుమూడు రోజులవరకూ ఎలా ఉన్నానో, ఏం చేసేనో ఏమీ స్మరణలేదు. తరవాత ఒకనాడు బాగా చీకటిపడ్డాక నిరాశగానే అలా వెళ్లేను. తలుపులు వేసి ఉన్నాయి. తాళంకూడా స్ఫుటంగానే కనిపించింది. వీధిలోని ఎలక్ట్రిక్కు దీపం వెలుగులో.

అక్కడితో సరిపోయేమాటయితే ఆ ఆశాభంగానికి స్థైర్యంగానే ఓర్చుకొని ఉందును. నాకు దీపావళి అంటే 'ఏమి మాట వినవలసి వస్తుందో, ఏమి ఉత్తరం వస్తుందో!' అని ఇంత భయం లేకపోవును.

సరిగ్గా మళ్ళీ దీపావళినాడు నాకు వచ్చిన ఉత్తరం - అది నాకు ఇంతభయానికి కారణం. అది జానకి వ్రాసిందని వేరే చెప్పాలా? అది ఇంకొకరికి చూపకూడదని ఆమె ఆజ్ఞ. ఆ ఆజ్ఞ జవదాటను.

వెంటనే ఉత్తరం అందిన తక్షణం బయలుదేరేను, వ్యవధి లేదని తెలుస్తూనే.

నాకు ఉత్తరం రాసిన కొద్ది క్షణాలకే, అంటే అంతకు రెండురోజులముందే ఆమె చెయ్యదలచిన పని ఏమో చేసేసింది.

నేను వెళ్లిననాటికి అక్కడ తలుపు తాళం వేసి సీలు వేసి ఉంది.

ఆమెభర్త స్వభావం తెలిసిన ఇరుగుపొరుగులవారు ఆత్మహత్యకంటే హత్యే అయి ఉండడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. అతగాణ్ణి పోలీసులు అరెస్టుచేసేరట. తక్కిన నిదర్శనాలుకూడా బాగానే దొరికాయట!

నాదగ్గర ఉన్న ఉత్తరంతో అతణ్ణి నేను సంరక్షించగలిగి ఉందునేమో! కాని, ఆ మనిషిని రక్షించడమా? అయినా ఆ ఉత్తరంలోని విషయాలు ఇతరులకి చూపించేందుకు నాకు అనుమతి లేదు కదా!

తరువాత కేసు ఏమయిందో నిజంగా నేనేను తెలుసుకోలేదు.

కాని, ఇప్పటికీ (ఎప్పటికీ ఇంతే కాబోలు) దీపావళి అంటే నాకు కలిగే చితుకూ, వేదనా అలాగే అంత బలంగానే ఉన్నాయి.


## నారసింహ లేహ్యము

బంగారు చేర్పబడినది. మేహము. విక్కాక, విటత్తువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తులా డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ

పి. సి. ఏ. & కంపెని. పెరిదేవి—నెల్లూరు జి.

బ్రాంచి: 7 సీను మొదలి వీధి, మద్రాసు.